మిర్చి యార్డు సమాచారం
(శుక్రవారం ధరలు)



వచ్చిన బస్తాలు	25,813
అమ్మకాలు	28,436
నిల్వ	2,521

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	17,000 – 28,500
నంబరు-5	17,000 – 25,300
341	17,500 – 25,500

నాన్ ఏసీ ప్రత్యేక రకం క్వింటా (రూ.)

తేజ	16,500 – 22,000
బాడిగ-355	17,000 – 27,500
దేవనూరు డీలక్స్	16,500 – 25,500
ఆర్మూర్	16,000 – 22,500
తాలు	8,500 – 15,500

ఏసీ కామన్ రకాలు క్వింటా (రూ.)

334	18,000 – 29,000
నంబర్ 5	18,000 – 25,500
341	18,000 – 25,300

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	17,500 – 22,500
బాడిగ-355	18,500 – 27,700
దేవనూరు డీలక్స్	18,000 – 25,000
తాలు	8,500 – 15,500

-కొరిటెపాడు (గుంటూరు)

క్లుప్తంగా

2, 3 తేదీల్లో భారీ వర్షాలు

గుంటూరు వెస్ట్: నవంబరు 2,3 తేదీల్లో భారీ వర్ష సూచన ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సీఎం సాయికాంత్ వర్మ శుక్రవారం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పైన ప్రకటించిన తేదీల్లో భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసిందని చెప్పారు. ప్రజలకు అధికారులు తగిన సూచనలు చేయాలన్నారు. బలహీనంగా ఉన్న భవనాలు, గుడిసెలలో ఎవరు ఉండొద్దని కోరారు. తడిసిన గోడల వద్దకు చెరువులు, వాగులు, వంకలు వద్దకు ఎవరు వెళ్లవద్దని, చేపలు పట్టడం, ఈత కొట్టడం వంటి పనులు చేయరాదని సూచించారు. చెట్ల కింద, హోర్డింగులు క్రింద ఉండరాదని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసి, ఎక్కడైనా నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న, ఏదైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల 08632234014 కంట్రోల్ రూమ్‌కు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

2న ఆర్చరీ జిల్లాస్థాయి ఎంపికలు

తాడేపల్లి రూరల్: ఆర్చరీ జిల్లాస్థాయి ఎంపికలు నవంబర్ 2వ తేదీన తాడేపల్లి రూరల్ కుంచనపల్లి గీతాంజలి సీబీఎస్సీ స్కూల్‌లో జరగనున్నట్లు కరస్పాండెంట్ రమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-14 బాలురు, బాలికల ఆర్చరీ జిల్లాస్థాయి సెలక్షన్లు జరుగనున్నాయని తెలిపారు. ఉదయం 9 గంటలకు ఆధార్ కార్డ్ జిరాక్స్, వయస్సు ధ్రువీకరణ పత్రంతో రిపోర్ట్ చేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 63048 81562 సంప్రదించాలని సూచించారు.



గుంటూరు కార్పొరేషన్ 6వ డివిజన్‌లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ మేయర్ అభ్యర్థి శ్రీదేవి



14 డివిజన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల, కార్పొరేటర్ అభ్యర్థి వెంకట సుభాషిణి



మున్సిపల్ ఎన్నికల భాగంగా తెనాలిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, చైర్మన్ అభ్యర్థి మద్దాలి శేషాచలం -సాక్షి నెట్‌వర్క్

లైంగికదాడి కేసులో యువకుడికి 20 ఏళ్ల జైలు

సహకరించిన తల్లికి మూడేళ్ల శిక్ష విధించిన తెనాలి పోక్సో కోర్టు న్యాయమూర్తి



తెనాలిరూరల్: బాలికపై లైంగికదాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.55 వేల జరిమానా, సహకరించిన అతడి తల్లికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.రెండు వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు వివరాలు.. పట్టణానికి చెందిన బాలిక పదో తరగతి చదువుతుండగా ముత్తెంశెట్టిపాలేనికి చెందిన 25 ఏళ్ల గుమ్మడి శ్రీనుబాబు ప్రేమ పేరుతో పరిచయం అయ్యాడు. బాలికను రెండుసార్లు అతడి ఇంటికి తీసుకెళ్లి అతని తల్లి దుర్గకు పరిచయం చేయగా, తన కుమారుడిని పెళ్లి చేసుకోమని కోరింది. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు ఆమెను గుంటూరులోని పిన్ని ఇంటికి పంపారు. పరీక్షలు ఉండడంతో తెనాలి తీసుకురాగా 2022 జనవరి 6వ తేదీ తెల్లవారుజామున బాలికను శ్రీనుబాబు తన వెంట ఇంటికి తీసుకెళ్లాడు. అతడి తల్లి దుర్గ ఖర్చులకు డబ్బు ఇచ్చి ఎక్కడికైనా వెళ్లి పెళ్లి చేసుకోమని చెప్పి పంపించింది. బాలికను రైలులో హైదరాబాద్ తీసుకెళ్లిన శ్రీనుబాబు అక్కడి ఓ గుడిలో బాలిక మెడలో పసుపుతాడు కట్టి ఇల్లు అద్దెకు తీసుకున్నాడు. బాలిక వద్దని వారించిన ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లిదండ్రులు కేసు పెట్టారని తల్లి ద్వారా తెలుసుకున్న శ్రీనుబాబు అదే నెల 20వ తేదీన బాలికను తీసుకువచ్చి ఆమె ఇంటి సమీపంలో వదిలి వెళ్లాడు. కేసును అప్పటి వన్ టౌన్ ఎస్‌ఐ కె.చాణక్య నమోదు చేయగా, అప్పటి డీఎస్పీ కె.స్రవంతిరాయ్ దర్యాప్తు చేసి చార్జిషీటు దాఖలు చేశారు. కేసు శుక్రవారం విచారణకు రాగా, సాక్ష్యాధారాలను పరిశీలించి తెనాలి పోక్సో కోర్టు న్యాయమూర్తి నిందితుడు శ్రీనుబాబుకు 20 ఏళ్ల కారాగార శిక్ష, రూ.55 వేల జరిమానా, అతని తల్లికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.రెండు వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. జరిమానా మొత్తం రూ. 57 వేలు బాలికకు ఇవ్వాలని, అలానే ప్రభుత్వం నెల రోజుల్లోగా బాలికకు రూ.ఐదు లక్షలు చెల్లించాలని ఆదేశించారు. ప్రాసిక్యూషన్ తరఫున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలినేని రాఘవయ్య వాదించారు. హెడ్‌కానిస్టేబుళ్లు కె.సాంబశివరావు, కె.నరసింహారావు సహకరించారు.

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు పంపిణీ కేంద్రాలు ఇవే..

గుంటూరు వెస్ట్: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు మండల కేంద్రాల్లో పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సీఎం సాయికాంత్ వర్మ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఎన్నికల సిబ్బంది పంపిణీ కేంద్రాలను గమనించి సకాలంలో చేరుకోవాలని ఆదేశించారు. పంపిణీ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లతోపాటు రూట్‌ల వారిగా సామగ్రి పంపిణీ ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ నవంబరు 5వ తేదీన, కౌంటింగ్ 7వ తేదీన జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

- గుంటూరు రూరల్ మండలంలో మండల పరిషత్ కార్యాలయం
- మేడికొండూరు మండలంలో మేడికొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
- పెదకాకాని మండలంలో పెదకాకాని మండల పరిషత్ కార్యాలయం
- పెదనందిపాడు మండలంలో పెదనందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
- ఫిరంగిపురం మండలంలో ఫిరంగిపురం మార్నింగ్ స్టార్ డిగ్రీ కాలేజీ
- ప్రత్తిపాడు మండలంలో ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయం
- వట్టిచెరుకూరు మండలంలో వట్టిచెరుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
- చేబ్రోలు మండలంలో చేబ్రోలు మండల పరిషత్ కార్యాలయం
- దుగ్గిరాల మండలంలో దుగ్గిరాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల
- కాకుమాను మండలంలో కాకుమాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
- కొల్లిపర మండలంలో కొల్లిపర మండల పరిషత్ కార్యాలయ సమీపంలోని ఏ.ఆర్.ఆర్ జూనియర్ కళాశాల
- పొన్నూరు మండలంలో చింతలపూడి ఇంజనీరింగ్ కళాశాల
- తెనాలి మండలంలో కొత్తపేట ఎస్.ఆర్.ఎస్.ఎం బాలుర ఉన్నత పాఠశాల

ఇండియన్ బ్యాంక్ Indian Bank — అమరావతి జోన్
జోనల్ ఆఫీస్-అమరావతి, #235/3, జెకెసి కాలేజీ రోడ్డు, గుంటూరు-522006. ఫోన్: 0863-2387130

బ్యాంకుకు తనఖాపెట్టని చరాస్తులను స్వాధీనం చేసుకోవడం గురించి – సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నోటీసు (బ్యాంకుకు తనఖాపుంచని ఐటమ్స్‌ను వదిలివేయడం)

ప్రదేశం : గుంటూరు
తేది : 30-10-2026

ఫ్రమ్: కమల్‌సేన్‌జీత్ కుమార్, చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, జోనల్ ఆఫీస్, అమరావతి.
టు, శ్రీ బి.సుబ్రమణ్యం (ఋణగ్రహీత/తనఖాదారు)
శ్రీ చల్లగుండ్ల విజయకుమార్ (ఋణగ్రహీత/తనఖాదారు)
సర్/మేడమ్,

విషయం: ఇండియన్‌బ్యాంక్ పొన్నూరు శాఖలోని OCC-6370680932 రుణ ఖాతా(ల)కు సంబంధించినది.

M/s.తేజ కమ్యూనికేషన్స్ మా వద్ద నుంచి కొన్ని రుణ సదుపాయాలు పొందారు. సదరు రుణాల తిరిగి చెల్లింపు కోసం కొన్ని ఆస్తులను తాకట్టు పెట్టడం ద్వారా భరోసా కల్పించడం జరిగింది. మెసర్స్ M/s. తేజ కమ్యూనికేషన్స్ బ్యాంకుకు బకాయిమొత్తం చెల్లించడంలో విఫలమైనందున, చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 21-04-2023 తేదీన జారీ చేసిన నోటీసు ద్వారా చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాలని ఆదేశించడమైనది. భరోసా కల్పించిన ఆస్తుల స్వాధీనాన్ని చేపట్టడం ద్వారా బ్యాంక్ తన హక్కులను అమలుపరిచే పరిస్థితి ఏర్పడింది. రుణగ్రహీతలు అయిన శ్రీ బి. సుబ్రహ్మణ్యం మరియు శ్రీ చల్లగుండ్ల విజయ కుమార్ చెల్లింపులు చేయడంలో విఫలమైనందున, షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తి లోపల లభ్యమైన చరాస్తులు/సరుకులు/వస్తువుల జాబితాను బ్యాంక్ తయారు చేసింది.

షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తి లోపల ఉన్నప్పటికీ, బ్యాంకుకు తాకట్టు/హైపోథికేట్ చేయని వస్తువుల వివరాల జాబితాను బ్యాంక్ నమోదు చేసింది. దీని ప్రతి AO వద్ద అందుబాటులో ఉంది. బ్యాంకుకు తాకట్టు/హైపోథికేట్ లేదా ఛార్జ్ చేయని సదరు వస్తువులను 03 రోజుల వ్యవధిలో తొలగించుకోవడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని దీని ద్వారా మిమ్మల్ని కోరడమైనది.

అటువంటి వస్తువులకు సంబంధించి ఏదైనా నష్టం లేదా దొంగతనం జరిగితే దానికి బ్యాంక్ ఎటువంటి బాధ్యత వహించదని దీని ద్వారా స్పష్టం చేయడమైనది. అంతేకాకుండా, ఈ వస్తువులు బ్యాంకుకు తాకట్టు/హైపోథికేట్ చేయబడనందున, వీటికి బ్యాంక్ ఎలాంటి బీమా రక్షణ తీసుకోదని కూడా స్పష్టం చేయడమైనది. అధీకృత అధికారితో ముందస్తుగా నిర్ణయించిన సమయంలో, మీ స్వంత ఖర్చులు మరియు వ్యయాలతో ఆ చరాస్తులను స్వాధీనం చేసుకునే స్వేచ్ఛ మీకు కలదు. మీరు ఆ చరాస్తులను తక్షణమే మరియు / లేదా 3 రోజులలోగా తొలగించకపోతే, ఈ విషయమై మీకు ఇకపై ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సదరు వస్తువులను అక్కడే వదిలివేయడానికి బ్యాంక్ నిర్బంధించబడుతుంది.

సదరు వస్తువులకు సంబంధించి ఎలాంటి బీమా లేదా వాటి విలువ క్షీణతకు బ్యాంక్ బాధ్యత వహించదు. బ్యాంకుపై ఎలాంటి చట్టపరమైన బాధ్యత లేనప్పటికీ, సహజ న్యాయ సూత్రాలకు కట్టుబడి మాత్రమే ఆ వస్తువులను వేరొక ప్రదేశంలో భద్రపరచడం జరిగింది. ఈ నోటీసు అందిన 3 రోజులలోగా సరుకులను/వస్తువులను స్వాధీనం చేసుకోవడానికి దీనిని తుది నోటీసుగా పరిగణించగలరు. అలా చేయని పక్షంలో బ్యాంక్ అన్ని వస్తువులను వదిలివేయవలసి వస్తుంది. అందుకు మీరు మాత్రమే పూర్తిగా బాధ్యత వహించవలసి ఉంటుంది.

షెడ్యూల్: స్వాధీనం చేసుకున్న ఆస్తుల నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడాయి: తాకట్టు పెటిన ఆసులు: పొన్నూరు మండలం, తెలగపాలెం, వార్డు నెం. 31, బ్లాక్ నెం. 25, డోర్ నెం. 25-10-35, సర్వే నెం. 380/5 లోని 87 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న శ్రీ బి. సుబ్రహ్మణ్యం గారికి చెందిన ఆర్‌సీసీ భవనం. **పరిహద్దులు: తూర్పు:** దీపాలశెట్టి అంకయ్య ఆస్తి (7'06"), **పడమర:** రింగ్ రోడ్డు, **దక్షిణం:** చొప్పరపు బుల్లి సుబ్బయ్య ఆస్తి (12'25"), **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు

మీ విశ్వాసంతో,
అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

పత్రికా స్వేచ్ఛపై దాడిని సహించం



- ఆత్మకూరు సాక్షి రిపోర్టర్ సుబ్బారెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండించిన ఏపీయూడబ్ల్యూజే
- జిల్లా కలెక్టర్, ఎస్పీలకు వినతిపత్రాలు అందజేత

గుంటూరు వెస్ట్: కర్నూలు జిల్లా ఆత్మకూరు రూరల్ సాక్షి దినపత్రిక విలేకరి సుబ్బారెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తుల దాడిని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీయూడబ్ల్యూజే) తీవ్రంగా ఖండించింది. శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ నుంచి మీడియా ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎన్ మీరా మాట్లాడుతూ సుబ్బారెడ్డిపై దాడి చేసిన దుండగులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని కోరారు. సమాజంలో జర్నలిజం చేసే క్రమంలో కొన్ని పార్టీలు విలేకరులను టార్గెట్ చేయడం సరి కాదన్నారు. కేవలం ఉపాధి కోసం మాత్రమే చాలా మంది రిపోర్టింగ్ చేస్తున్నారని చెప్పారు. సదరు రిపోర్టర్‌కు కూడా కుటుంబం ఉంటుందని గుర్తించాలని కోరారు. బాధితుడు సుబ్బారెడ్డికి తక్షణం వైద్య సాయంతోపాటు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి కె.రాంబాబు మాట్లాడుతూ ఎన్నికలు జరిగే ప్రతి సారి రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట రిపోర్టర్లపై దాడులకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై అధికార పార్టీల కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటువంటి సంస్కృతి సమాజానికి మంచిది కాదని హితవు పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ సీఎం సాయికాంత్ వర్మ, ఎస్పీ వకుల్ జిందాల్‌కు మీడియా ప్రతినిధులు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సాక్షి ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో ఇన్‌చార్జి ఎన్.మాధవరెడ్డి, సిటీ కేబుల్ రిపోర్టర్ గిరి, ఏపీయూడబ్ల్యూజే నాయకులు కె.ఫణీంద్ర, వెంకయ్య, రామ్ ప్రసాద్, కె.శ్రీనివాసరావు, ప్రశాంత్, మల్లేశ్వర రావు, కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే
చట్టపరమైన చర్యలు

నగరంపాలెం: జిల్లాలో ఎన్నికల ప్రచార గడువు ముగిసిందని, గడువు ముగిశాక ఎవరైనా ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఓటర్లకు నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీతో ప్రలోభాలకు గురి చేయడం నేరమని అన్నారు. ఇటువంటి దృశ్యాలు స్థానికంగా ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఓటర్లను జిల్లా ఎస్పీ కోరారు. గుంటూరు నగరపాలక సంస్థ, తెనాలి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికలతో సంబంధం లేని బయటి వ్యక్తులకు అనుమతుల్లేవని స్పష్టంచేశారు. ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు/ అపోహలుంటే పోలీస్ అధికారులను సంప్రదించాలని చెప్పారు. తద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని, ఎవరూ కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు/ మద్దతుదారులు పరస్పరం సంయమనం పాటించాలని చెప్పారు. ఎన్నికల్లో ఘర్షణలకు, అవాంఛనీయ ఘటనలకు అవకాశం కల్పించవద్దని అన్నారు. గుంటూరు, తెనాలిలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యలు పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ప్రతిఒక్కరూ పాటిస్తూ, పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

దూరవిద్యా కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

గుంటూరు రూరల్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా దూరవిద్యా విధానంలో విద్యను పొందేలా వ్యవసాయ సర్టిఫికెట్ కోర్సులను ప్రారంభించినట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ మణి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దూర విద్య ద్వారా ఆన్‌లైన్ విధానంలో సేంద్రియ వ్యవసాయం, తేనెటీగల పెంపకం, చిరుధాన్యాల ఉత్పత్తి ఆధారిత విలువల జోడింపు వంటి 8 వారాల (2నెలల) కోర్సులకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు రూ 1500 చొప్పున ఫీజు చెల్లించి కోర్సుకు పేరు నమోదు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్ సదుపాయం కంప్యూటర్, ఆండ్రాయిడ్ ఫోన్, ఐపాడ్ కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు నవంబర్ 16వ తేదీ ఆఖరు తేదీగా నిర్ణయించారన్నారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌ను కానీ, 7036689346, 8096085560 సెల్ నంబర్లకు ఉదయం 9 గంటలనుంచి సాయంత్రం 7 గంటల వరకూ మాత్రమే కాల్‌చేసి నమోదు చేసుకోవాలన్నారు.

నర్సెస్ యూనియన్ జిల్లా కార్యవర్గానికి పలువురి ఎంపిక



నూతనంగా ఎన్నికైన నర్సుల సంఘం నేతలను అభినందిస్తున్న జిల్లా, రాష్ట్ర సంఘ నేతలు


గుంటూరు మెడికల్: ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ (ఏపీజీఎంఏ) గుంటూరు జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం గుంటూరు జీజీహెచ్‌లోని నర్సింగ్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు రాధమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుంటూరు జిల్లా అధ్యక్షురాలు కోటమ్మ ఆధ్వర్యంలో కో ఆప్షన్ పద్ధతిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేశారు. నాలుగు ఉపాధ్యక్ష పదవులకు ఎ.హేమలత, కళ్యాణి, సుధారాణి, ఫాతిమున్నిసాను, ఈసీ సభ్యురాలిగా శారదను కో ఆప్షన్ పద్ధతిలో నియమించారు. నూతనంగా ఎంపికైన వారు నేటి నుంచి జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతారని నర్సుల సంఘం జిల్లా కార్యదర్శి పద్మజ తెలిపారు.

బాపట్ల అడహక్ కమిటీ ఏర్పాటు

బాపట్ల జిల్లా నర్సుల సంఘం నూతన కమిటి ఏర్పాటు చేసేందుకు అడహక్ కమిటి సభ్యులుగా ఐదుగురు సభ్యులను శుక్రవారం ఎంపిక చేశారు. గుంటూరు జీజీహెచ్‌లోని యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన అడహక్ కమిటి సభ్యులు సభ్యత్వాలు చేర్పించి, ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రాధమ్మ, కోటమ్మ సూచించారు.

నల్లబెల్లం తరలిస్తున్న వాహనం సీజ్

ఇద్దరిపై కేసు నమోదు



నెల్లికుదురు: అక్రమంగా నల్లబెల్లం తరలిస్తున్న వాహనం సీజ్ చేసి, ఇద్దరిపై కేసు నమోదు చేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండలంలోని శ్రీరామగిరి వెళ్లే క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై జి.కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని శ్రీరామగిరి గ్రామం వెళ్లే క్రాస్ రోడ్డు వద్ద తనిఖీ చేస్తుండగా కారులో తొమ్మిది క్వింటాళ్ల నల్లబెల్లం, 20కిలోల పటిక, 5లీటర్ల గుడుంబా ఉన్నట్లు గుర్తించారు. కారులో ఉన్న వ్యక్తిని విచారించగా.. మంగళగిరికి చెందిన పరుచూరి రాకేష్‌మనోహర్, నెల్లికుదురు మండలం జామతండాకు చెందిన గుగులోతు నాగేష్‌తో కలిసి అక్రమ వ్యాపారం చేస్తున్నారు. కారును సీజ్ చేసి, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పరారీలో ఉన్న నాగేష్ కోసం గాలిస్తున్న ఎస్సై వివరించారు.

బీఎస్సీ, బీటెక్ అభ్యర్థులకు మాన్యువల్ కౌన్సెలింగ్

గుంటూరు రూరల్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల్లో 2026-27 విద్యాసంవత్సరానికిగానూ బైపీసీ విభాగంలో ఏపీ ఎంసెట్ 2026 ర్యాంకుల ద్వారా బీఎస్సీ హానర్స్ అగ్రికల్చర్, బీటెక్ ఫుడ్ టెక్నాలజీలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థులకు మాన్యువల్ కౌన్సెలింగ్ నవంబర్ 2వ తేదీన ఉదయం జరుగుతుందని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎ మణి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్పెషల్ కేటగిరి పీడబ్ల్యూబీడీ, ఎన్‌సీసీ, స్కౌట్ అండ్ గైడ్స్, గేమ్స్, కాప్ అభ్యర్థులకు మధ్యాహ్నం నుంచి ఏపీ ఎంసెట్ ద్వారా మిగిలిన సీట్ల భర్తీకి మాన్యువల్ కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. 3వ తేదీనుంచి 11వ తేదీ వరకూ ఎన్నికలు, పండుగల సెలవుల కారణంగా కౌన్సెలింగ్ జరగదని తెలిపారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో జయ స్కందకు చోటు

- చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభ
- 75 దేశాలు.. 50 దేశాల జెండాలను సొంతంగా అమర్చి రికార్డు



మంగళగిరి టౌన్: చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూ మంగళగిరికి చెందిన ఎల్‌కేజీ విద్యార్థి బిశ్వజిత్ జయ స్కంద జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాడు. మంగళగిరిలోని బచ్‌పన్ – ఏహెచ్‌పీఎస్ పాఠశాలలో చదువుతున్న ఈ చిన్నారి తన అద్భుత నైపుణ్యంతో 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్–2026'లో చోటు సంపాదించుకున్నాడు. చిన్నారులకు ఆటపాటలే ప్రపంచంగా ఉండే వయసులోనే బిశ్వజిత్ తన జ్ఞాపకశక్తి, పరిశీలనా సామర్థ్యం, భౌగోళిక అంశాలపై ఆసక్తిని చాటుకున్నాడు. ప్రపంచ పటం, ఐరోపా ఖండానికి సంబంధించిన మ్యాప్‌లలో మొత్తం 75 దేశాలను, అలాగే 50 దేశాల జెండాలను ఎవరి సహాయం లేకుండా స్వయంగా గుర్తించి అమర్చడం ద్వారా తన ప్రతిభను నిరూపించుకున్నాడు.

వీడియో ద్వారా రికార్డులకు దరఖాస్తు..

బాలుడిలోని అసాధారణ ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు లక్ష్మీ భార్గవి, రామకృష్ణ అతడి నైపుణ్యాన్ని వీడియో రూపంలో చిత్రీకరించారు. అనంతరం ఆ వీడియోను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్–2026కు పంపించి రికార్డు కోసం దరఖాస్తు చేశారు. దీనిని పరిశీలించిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ తరుపున ప్రతినిధులు సుమారు పది రోజుల క్రితం పాఠశాలకు చేరుకున్నారు. అక్కడ చిన్నారి ప్రతిభను ప్రత్యక్షంగా పరీక్షించి, సంబంధిత నివేదికను తదుపరి పరిశీలన కోసం ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు పంపించారు.

శుక్రవారం రికార్డు ప్రకటన..

పాఠశాలలో నిర్వహించిన ప్రతిభా పరీక్షకు సంబంధించిన నివేదికను పరిశీలించిన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వాహకులు శుక్రవారం బిశ్వజిత్ జయ స్కందకు రికార్డుల్లో స్థానం కల్పిస్తూ అవార్డును ప్రకటించినట్లు బాలుడి తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం మీడియాకు తెలిపారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బాలుడి స్థానం కల్పించడంతో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఎల్‌కేజీ చదువుతున్న దశలోనే ప్రపంచ దేశాల పటాలు, జాతీయ జెండాలపై అవగాహన కలిగి ఉండటం విశేషమని పలువురు అభినందిస్తున్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా (Bank of Baroda)
జోనల్ ఆఫీస్ స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్
3-5-822/5, మొదటి అంతస్తు, హైదర్‌గూడ మెయిన్ రోడ్, హైదర్‌గూడ, హైదరాబాద్-29. ఇ-మెయిల్: armhyd@bankofbaroda.co.in
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్9(1)కు నిబంధన చూడండి)
SARFAESI చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

[illegible]

రిజర్వు ధర: రూ. 7,70,00,000/- (భూమి మరియు భవనాల కోసం)
ఈఎమ్‌డీ: రూ. 77,00,000/- | బిడ్ ఇంక్రిమెంట్: రూ. 5,00,000/-
వేలం తేదీ: 26.11.2026 | వేలం సమయం: ఉ. 11.00 గం. నుండి మ. 3.00 గం.
ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: 13.11.2026 ఉ. 11.00 గం. నుండి మ. 03.00 గం.
అమ్మకం DRT, విశాఖపట్నం వద్ద పెండింగ్‌లో ఉన్న SA No. 505/2025 ఫలితానికి లోబడి ఉంటుంది.

[illegible]

తేది: 30.10.2026, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

సాక్షి క్లాసిఫైడ్స్

Education

B.Sc., Nursing Govt. / Convenor Quota Seat కు Inter Bi.PC Group తో AP EAPCET పాసైన వారు అర్హులు. స్కాలర్ షిప్ వచ్చును. సంప్ర: 9848129500

WANTED SCHOOL BUILDING
■ Wanted School Building (20 - 30 rooms) in Lakshmipuram, Pandaripuram, Koritipadu & near by areas in GNT. 6305028254 [G-1188]

Services

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్: 81422 92071 [G-58]

Wanted
■ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్‌లైఫ్‌లో టీమ్ రిక్రూట్ చేయుటకు మేనేజర్స్ కావలెను. ఆన్‌రోల్ జాబ్ 30k + ఇన్సెంటివ్ వర్క్ ఫ్రమ్ హోమ్ సంప్ర: 9949839400, 9032592584 [G-637]
■ గుంటూరులో ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో పని చేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. 10thపాస్, జీతం: 15వేలు వరకు+బోనస్. ✆ 9440870099 [G-350]

■ గుంటూరు కొరిటెపాడు హనుమయ్యనగర్ రోడ్, వినాయకుడి గుడి దగ్గర సిరి స్వీట్స్ షాపునందు సేల్స్‌గర్ల్స్ కావలెను. జీతం: 12-18K. సంప్ర: 93471 66699 [G-802778]
■ ITI / డిప్లొమా/ డిగ్రీ (ఎలక్ట్రానిక్స్) కోర్స్ చేసిన వారికి అవకాశం. CC TV Camera Installation and Servicing, Audio Systems Maintenanceలో అనుభవం ఉన్నవారికి ఉద్యోగాలు కలవు. వివరాలు కోసం సంప్రదించండి. ఫోన్ నెంబర్: 87126 25322 [G-7053]

WANTED DEALERS
■ 50 సంవత్సరాల చరిత్ర గల కెనటిక్ 2 వీలర్ ఇప్పుడు ఎలక్ట్రికల్ 2 వీలర్స్‌లో కెనటిక్ DX మీ ముందుకు వస్తున్న కంపెనీకి ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా సబ్ డీలర్స్ కావలెను. ✆ 98665 15888 [G-633]

సాక్షి క్లాసిఫైడ్స్ — గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ. 100/- మాత్రమే | ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు 7075167663 7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.